# కర్ణ మహాభారతం



శ్రీ శార్వరి

# కర్ణ మహా భారతం

శ్రీ శార్వరి

ప్రచురణ

**మాస్టర్ యోగాశ్రమం**

**KARNA MAHAA BHAARATHAM**
*by Sri Sarvari*

First Edition : May, 2014

**Price : Rs. 200/-**

**MASTER YOGASHRAM**
Plot 89, Krishna Enclave, M.D. Farm Road,
Tirumalagiri, SECUNDERABAD - 500 015.
Phone : (040) 2779 0094, Cell : 8179321129

Title Design by
**ANUJAY VOOTLA**

Production :
**YOGAALAYA**
Cell : 9393933946
www.yogaalaya.org / www.yogalaya.in

# నిత్య సత్య యోగి కర్ణ



**- శ్రీ శార్వరి**

విధి కొన్ని సార్లు యోగ్యుడు, సమర్థుడు అయిన వ్యక్తినే నానా కష్టాలకు గురిచేసి వేధిస్తుంది. అయోగ్యుల్ని అందలం ఎక్కిస్తుంది. అది 'విధి' విలాసం.

మహాభారత కధలోని వందలాది పాత్రలలో ఉత్తమోత్తమం కర్ణపాత్ర. కర్ణుడు సామాన్యంగా జీవించిన అసామాన్యుడు, మాన్యుడు. మహనీయుడు, మహాయోగి. జన్మించింది మొదలు చివరివరకు మృత్యువు నీడలో నడుస్తూ, మృత్యువంటే భయం లేకుండా జీవిస్తూ, మృత్యువునే భయపెడుతూ, మృత్యువును జయించిన వాడు ... మృత్యుంజయుడు.

సత్యాన్ని నమ్మినవాడు, సత్యం ఊపిరిగా శ్వాసించినవాడు కర్ణుడు.

అతను కుంతీ తనయుడా? రాధేయుడా? తనకే తెలియకుండా జీవితాంతం ఒక సత్యం కోసం తపనపడి, తపస్సుగా జీవించినవాడు. ప్రతిక్షణం మరణిస్తూ, మరణం అంటే భయపడకుండా మరణాన్ని అనుక్షణం ఆశ్వాసిస్తూ జీవించినంత కాలం మరణిస్తూ జీవించినవాడు కర్ణుడు.

జీవితం అంటే ఒక మధురస్మృతి. ఒక తీయని జ్ఞాపకం. ఒక చెరగని అనుభూతి, కరగని కల. కర్ణునికి మాత్రం ఒక దుస్స్వప్నం. మరపురాని చేదు నిజం.

జీవితం అంటే నెమలి పింఛంలోని కదిలే రంగుల హరివిల్లు.

జీవితం అంటే వాడి రాలిన వకుళ సుమాలు మిగిల్చిన పరిమళం.

జీవితం అంటే చెరగని ఏనుగు అడుగు జాడలు.

మహాభారతంలో ప్రధాన పాత్రలు శ్రీకృష్ణ, అర్జునుడు అంటారు. కాదేమో! అసలు సిసలైన సజీవ పాత్రలు కర్ణ, కుంతి. ఆ రెండు పాత్రలు చదువరుల మదిలో హత్తుకుపోతాయి. హృదయాలను కదిలించే పాత్రలు ఆ రెండే. భారతంలో కనిపించని ప్రధాన పాత్ర 'మృత్యువు'. కర్ణ మహాభారతంలో కనిపించని ముఖ్యపాత్ర కర్ణుని 'ఆత్మ'. అందుకే కర్ణుడు ఆత్మయోగి అనిపిస్తుంది. నిజానికి అతను సత్యయోగి. నిత్యసత్యయోగి. శ్రీకృష్ణుడు, కర్ణుడు ఇద్దరు ఇద్దరేసి తల్లుల బిడ్డలు, ఇద్దరు తల్లుల ప్రేమలో పెరిగినవారు, ప్రేమను పంచుకున్నవారు. కర్ణునిది స్నేహ బంధం ... కృష్ణునిది బాంధవ్య బంధం. ఇద్దరూ బాంధవ్య బంధితులే గాని బంధ విముక్తులు. కర్ణుని హృదయం నిండా కృష్ణ పరమాత్మ తత్వం. శ్రీకృష్ణుని హృదయం నిండా కర్ణుని భక్త వాత్సల్యం. ఇద్దరి కిద్దరు పూర్ణయోగులు.

★ ★ ★

కర్ణుని దృష్టిలో ప్రతి మనిషి జీవితం ఒక రణ రంగం. ప్రతి ఎడద ఒక ధర్మక్షేత్రం. ప్రతివారి మనసు ఒక కురుక్షేత్రం. ధర్మం కోసం పోరాటం, సత్యం కోసం అంగలార్పు. తనను వెన్నంటి వస్తున్న మృత్యువు నీడను చూచి కర్ణుడు ఏనాడూ భయపడలేదు. జీవితానికి ముందు, వెనుక మృత్యువు కాపలా అని తెలిసిన ధీశాలి, తాత్వికుడు కర్ణుడు. మృత్యువే తన సత్య సంధతకు భయపడి పారిపోయింది. అతను మృత్యుంజయుడు.

ప్రతి పురుషుడు హృదయంలో తల్లిని దేవతలా ఆరాధిస్తాడు. మనసులో ప్రేయసికి పూలపానుపు అమరుస్తాడు. పురుషుడు ఎప్పుడూ అర్ధనారీశ్వరుడే. కర్ణుడు ఉర్వీ హృదయేశ్వరుడే, కౌంతేయుడు, రాధేయుడు, యోగ జీవనుడు.

జీవితం యుద్ధరంగం అయితే ప్రతి మనిషి ఒక సైనికుడే. యుద్ధం చేయడమే సైనికుని కర్తవ్యం. గెలుపు ఓటముల బాధ్యత తనది కాదు. ఫలితాలు ఆశించడు. ప్రాణార్పణకు సైతం వెనుకాడనివాడే ధీరుడు. ఎన్ని బాణాలు వచ్చి గుచ్చుకున్నా, గుండెను ఎదురొడ్డి పోరాడడమే లక్ష్యం. జీవన రథ చక్రం క్రింద నలిగిపోతూ ప్రాణాలు అర్పించవలసిందే.

కర్ణ జీవితం ప్రతి మనిషికి ఆదర్శం. ప్రతి మనిషి జీవితంలో కనిపించే మిత్రుల కన్నా, కనిపించని శత్రువులే అధికంగా ఉంటారు. మిత్రులుగా నటించే వారిలో శత్రువులుంటారు. శత్రవుల్లా కోపగించేవారిలో మంచి మిత్రులుంటారు.

జీవితం చీకటి వెలుగుల మయం.

మృత్యువు నీడలో, కనిపించని చీకటి దారుల్లో పరుగే జీవితం.

***"Man is truly human who lives for others".***

# కర్ణ మహా భారతంలో ...


| | | |
|---|---|---|
| 1. | కల వరమాల | 7 |
| 2. | తండ్రికి తగిన తనయ ఉర్వి | 17 |
| 3. | స్వయంవరం | 27 |
| 4. | స్వప్న తీరంలో | 37 |
| 5. | హస్తినలో అలజడి | 52 |
| 6. | ఉభయమిత్రులు | 61 |
| 7. | శకుని చెలగాటం | 73 |
| 8. | ఇంద్రప్రస్థం | 84 |
| 9. | పరాభవం | 96 |
| 10. | ప్రతీక్షణ | 106 |
| 11. | ఎడబాటు | 119 |
| 12. | కుంతిపురాణం | 130 |

| | | |
|---|---|---|
| 13. | వృషకేతు | 144 |
| 14. | భానుమతి | 154 |
| 15. | కర్ణుని ప్రతిజ్ఞ | 164 |
| 16. | కర్ణుడికి కుంతి ఏమవుతుంది? | 171 |
| 17. | ఇంద్రజాలం | 182 |
| 18. | పాండవ పరిక్రమణ | 191 |
| 19. | కృష్ణ రాజకీయం | 201 |
| 20. | భీష్మ హృదయం | 211 |
| 21. | కుంతీ విలాపం | 222 |
| 22. | రణ రంగం | 233 |
| 23. | కర్ణ ప్రహారణం | 242 |
| 24. | హస్తినకు దారి | 256 |
| 25. | చివరికి మిగిలింది? | 267 |

# కర్ణ మహా భారతం

## 1

## కల వరమాల

*కలలు వాస్తవాలకు ప్రతిబింబాలంటారు! నిజమా? ఏమో!*

*అయితే కలలు నిజాలు కావడం కొంత నిజం!*

*కరిగిపోయే కలలు కొన్ని ... నిజాలయ్యే కలలు మరికొన్ని!*

*తను కన్నది కలా? నిజమా? అది కలవరం కాదు గదా!*

*కల వరం కావడం నిజంగా అదృష్టం.*

*కల నిజం అవుతుందా? చూడాలి!*

**దిగ్గున మెలకువ వచ్చింది. ఒళ్లు పులకరించింది. చిరుచెమటలు పట్టాయి. గుండెలో దడ. శరీరంలో తొట్రుబాటు. నిన్న, మొన్న వచ్చిన కలే. మరల మరల వస్తే నిజమేమో అనిపిస్తుంది. నిజమేనేమో! అదే రూపం, అదే మూర్తి.**

లే ఎండలో ధగధగ మెరిసే మణిఖచిత కుండలాలు. సువర్ణ కవచం. ఎంత అందం! జన్మతః సంక్రమించిన అలంకరణలు. అవే వరాలు. వరపుత్రుడేమో!

నాడు హస్తినలో చూచింది మొదలు, మనసులో ముద్రపడిన రూపసిని క్షణం మరువలేకపోతోంది. ఏమిటీ అనుబంధం? ఆత్మబంధమా! ఆ ఠీవి, విలు విద్యానైపుణ్యం తనకు తనే సాటి. అర్జునుని ముందు, గురుజనుల ఎదుట గాంఢీవం ఎక్కుపెట్టడానికి ఎంత ధైర్యం కావాలి? ఎంతటి ఆత్మవిశ్వాసం ఉండాలి! ఏమిటో! అతని ఆలోచన రాగానే మనస్సు ఉరకలు వేస్తోంది. అర్జునుని కన్న కాస్త పొడవు. అందంలోనూ కాస్త మిన్న.

ఉర్వీ నిట్టూర్చింది. ఆనాడు హస్తినలో అతనిని అభినందించడానికి బదులు అభిశంసించారు అందరూ. అసూయ! పాపం, ఎంతబాధ పడ్డాడో! తనకే అంత బాధ అనిపించింది. అతను ఇంకెంత బాధపడి ఉంటాడు? కనుకనే తన కలలోకి వచ్చి పలకరిస్తున్నాడా? కవ్విస్తున్నాడా! పరీక్షిస్తున్నాడా? అవును – అతని పేరు 'కర్ణ'. అతని సహజ కర్ణాభరణాల వల్ల ఆ పేరు వచ్చి ఉంటుంది. అది పెట్టిన పేరు కాదు జన్మతో తెచ్చుకున్న పేరు. అది ఎవరికీ సాధ్యపడదు.

హస్తినలో కురు, పాండు నందనుల కోసం ఏర్పాటు చేసిన విలువిద్య ప్రతిభా పరీక్ష అది. భీష్మ పితామహుడు మక్కువ పడి ఏర్పాటు చేశాడు. అందరూ రాచబిడ్డలే పోటీలో. ఆ సందర్భంలో అందరి దృష్టిని ఆకర్షించినవాడు కర్ణుడు. ఎందరి ప్రశంసలో అందుకున్నాడు. తాను అజేయుడ నని నిరూపించుకున్నాడు. అతనిలో ఏదో దైవాంశ ఉంది. అర్జునుని మించిన హస్తలాఘనం ఉంది. భీముని కున్నంత శరీర దారుఢ్యం ఉన్నది. రాజసం ఉంది. వేళ కాని వేళ సూర్యోదయం అయినట్లు కర్ణుని ప్రవేశం కొత్త ఆశల్ని కలిగించింది. అది చిత్రమైన సన్నివేశం.

అతను ఠీవిగా వచ్చి ద్రోణాచార్యునికి, కృపాచార్యునికి నమస్కరించిన తీరులోనే రాజసం కనిపించింది. విద్యాగర్వం తొంగి చూచింది. అర్జునుడు ఆశ్చర్యంగా చూచాడు అతని వైపు.

"నాపేరు కర్ణ! విలువిద్యలో కొంత ప్రవేశం ఉంది. ప్రావీణ్యం కూడా ఉన్నదనే నా విశ్వాసం. వీరిలో ఎవరికీ తీసిపోనిది నా ప్రతిభ. మీరు అనుమతిస్తే నా ప్రతిభను ప్రదర్శించాలని కోరికగా ఉంది."

అతని మాటల్లో వినయం ఉంది. ఆత్మవిశ్వాసం ఉంది.

అంతఃపుర కాంతలతో చేరి ప్రదర్శన తిలకిస్తున్న ఉర్వీ అప్పుడు ఆసక్తిగా చూచింది. తొలిచూపులోనే అతనిని వరించింది.

ఉర్వీ పుకేయ రాజకుమారి. ధృతరాష్ట్రునికి, గాంధారి దంపతులకు బాగా పరిచయం. బంధుత్వమూ ఉంది. రాజా పుకేయ వారి బంధువర్గంలోని వాడు. రాజమాత కుంతీదేవి ప్రక్కన కూర్చుని చూస్తోంది. ఉర్వీ తల్లికి, కుంతికి చిరకాల మైత్రి. అందుచేతనే ఉర్వీ కుంతిని కన్నతల్లిలా ప్రేమిస్తుంది. గౌరవిస్తుంది. చనువుగా అడిగింది.

"అమ్మా! ఎవరతను? ఎప్పుడూ చూచిన జ్ఞాపకం లేదు. పాండవులలోని వాడా? కాదు. కౌరవ సోదరులలో ఒక్కడా? తెలియదు. ఎవరా సుందరుడు?"

కుంతీదేవి కలవరపడ్డది. జవాబు చెప్పకుండా ప్రశ్న విననట్లు తల తిప్పింది. "చాలా ఉక్కపోతగా ఉంది ఉర్వీ!"

ఉర్వి కూడా ఆ విషయం మరచి ప్రదర్శన వైపు దృష్టి మళ్లించింది. అందరి చూపులు అర్జునుని వైపు తిరిగాయి. కర్ణుని రాకతో అర్జునుని స్పందన మారింది. కర్ణుని ఎవరూ పట్టించుకోలేదు. ఉర్వి ఒక్కతే కర్ణుని నఖశిగ పర్యంతం గమనించింది ... ఆర్తిగా, ఆసక్తిగా. కర్ణుని గురించి ఎవరి ఆలోచన వారిది. ఎవరి అంచనాలు వారివి.

కర్ణుని హస్త లాఘవం చూచిన వారంతా అప్రతిభులైనారు. శిలా ప్రతిమలే అయినారు. అర్జునుని మించిన విలుకాడని ప్రశంసలు కురిపించారు. లోలోపల అతనిని మెచ్చుకోనివారు లేరు. అతను ధనస్సు పట్టిన తీరు, అస్త్రాలు సంధించిన వైనం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉర్వికి మరీ మరీ నచ్చాయి. ఆనందంతో ఎగిరిపడ్డది.

దుర్యోధనుడు లోలోపల సంతసించాడు. అతని పెదవులపై చిరునవ్వు లాస్యం చేసింది. లోలోపల అనుకున్నాడు ... “నీవు ఎవరవో నాకు తెలియదు మిత్రమా! అదృష్టం నీ రూపంలో నన్ను వెతుక్కుంటూ వచ్చిందనిపిస్తోంది. నీవు మాకు ఆత్మీయుడ వైనావయ్యా. నాసోదరులలో నీవూ ఒకడివి.”

అక్కడి పరిణామాలకు అర్జునుడు ఉలిక్కి పడ్డాడు. నొసలు చిట్లించి చూచాడు. లోపల నుండి ద్వేషం, రోషం, అసూయ పొంగి వచ్చాయి.

“ఇతగాడు కౌరవ పక్షాన నిలవడు గదా!” అనిపించింది.

“నీవు ఎవరైతే నాకేంగాని, అయినా అనామకుడివే గదా! ఆహ్వానం లేకుండా వచ్చినవాడివి. ఇట్లా ప్రవర్తించడం సంస్కారం కాదు. ఒకసారి ఓడిపోతే నీ అహం తగ్గుతుంది. నిన్ను ఓడించి తీరతాను. ఇదే నా శపథం.”

అర్జునుని మాటలకు కర్ణుడు నవ్వుకున్నాడు.

“పోటీ అంటే పోటీయే గదా అర్జునా! పోటీలో గెలిచినవాడే విజయుడు. మాటలెందుకు?”

అంతలో భీముడన్నాడు : “ఈ యువకుడు సమర్థుడే కాదు చతురుడు కూడా. అర్జునుని మించినవాడనిపిస్తోంది.”

భీమసేనుని ప్రశంసలకు కర్ణుని మొహం వికసించింది. చూపుల్లో గర్వం కాస్త తగ్గింది. అర్జునుని, కర్ణుని మార్చి మార్చి చూచింది ఉర్వి.

“తిక్క కుదిరింది” అనుకుంది.

ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కి గంభీరమైంది. ఏం జరగబోతోందో ఎవరికీ అర్థం కాలేదు. అర్జునుడు ద్వంద్వ యుద్ధానికి సిద్ధపడ్డాడు. అకస్మాత్తుగా సూర్యునికి నల్లని మేఘం అడ్డు వచ్చింది. చీకట్లు ఆవరించాయి. వర్షించే సూచనలు కనిపించాయి.

"ఆగండి! ఈ పోటీ నాకు ఇష్టం లేదు" అది కుంతీ దేవి. స్వరంలో ఆవేశం. కుంతిలోని అసహనం గమనిస్తూనే ఉంది ఉర్వి.

"పోనీయండమ్మా ఉత్తిత్తి యుద్ధమే గదా! ఎవరు బలవంతులో, ఎవరు బలహీనులో తెలుస్తుంది. వాళ్ల మధ్య కక్ష ఉండదు గదా? అవునమ్మా! ఇంతకీ ఆయువకుడు ఎవరు! మీకు తెలిసిన వాడా? ఆట అంటేనే ఆట విడుపు."

"నీ మొహం! ఎవరో ఒకరు గెలవడం కాదు. అదే ప్రాణాంతకం అవుతుంది. పిచ్చి పిల్లా!"

ఉర్వి వలె కుంతి ఆంతర్యం తెలియని కృపాచార్య ఆశ్చర్యపడ్డాడు. అతను కల్పించుకోక తప్పలేదు.

"ఇది రాకుమారుల ప్రతిభకు పరీక్ష గానీ, బలపరీక్ష కాదు. నిబంధనల ప్రకారం పోటీకి క్షత్రియులే అర్హులు."

కర్ణుని చూచి అన్నాడు. "బాబూ! నీ ప్రత్యర్థి క్షత్రియ రాకుమారుడు. మరి నీవు ఎవరవు? నీ కులగోత్రాలేమిటి? నీ అర్హత లేమిటి? నీ చరిత్ర ఏమిటో చెప్పు?" సౌమ్యంగా ప్రశ్నించాడు కృపాచార్య.

ఉర్వి మరింత ఆసక్తిగా చెవులు రిక్కించి వినసాగింది.

ఉర్వితో సహా, సభా స్థలిలో ఉన్నవారందరికీ ఆ యువకుడు ఎవరన్న జిజ్ఞాస కలిగింది. కృపాచార్య అన్నట్లు నియమాలు అవే. కుంతీదేవి ఉర్విచేయి గట్టిగా పట్టుకుని ఉద్వేగాన్ని అణచుకుంది. సభా మండపంలో ప్రతిఒక్కరు అతని సమాధానం కోసం చూచారు. ఆకాశం మేఘావృతం కావడంతో వెలుగు తగ్గింది.

"ఏమిటి ఉలకడు, పలకడు, సమాధానం చెప్పడు" అనుకుంది ఉర్వి.

అతనెవరో ముఖ్యంగా తెలియవలసింది తనకే.

ఎవరో పెద్దగా అరిచారు. "అతను ఎవరైనా గాని, అర్జునుని మించిన వాడేలే! రాజకుమారుడు కానంత మాత్రాన అనర్హుడవుతాడా? పోటీకి పనికి రాడా?"

"నేను ఈ యువకుని అంగరాజ్యానికి రాజుని చేస్తున్నాను." దుర్యోధనుడు అతని తలపై కిరీటం పెట్టి, చేతికి కరవాలం యిచ్చి అభినందించాడు.

"మిత్రమా! ఇప్పుడు నీవు రాజువి. ఎవరూ నిన్ను కాదనరు. రాజ్యార్హత కలవాడు క్షత్రియుడే. క్షాత్రమే రాజుకు అర్హత."

ఉర్వి లోలోన సంతసించింది. కుంతి కూడా ఆనందించింది. ఇప్పుడు కర్ణునికి ఇద్దరూ అభిమానులే. దుర్యోధనుడు వీరాభిమాని.

అంతలో సభాస్థలి లోంచి ఒక ముసలి వ్యక్తి లేచి వచ్చి కర్ణుని కౌగిలించు కుని అభినందించాడు. ఎవరతను?

కర్ణుడు అతని పాదాలకు నమస్కరించాడు. సభాసదులు నివ్వెరపోయారు. ఏమిటా విచిత్రబంధం. అది పాండవులకు అర్థం కాలేదు. ఎగతాళిగా నవ్వారు. ఉర్వి అంతా గమనిస్తూనే ఉంది ఊపిరి బిగపట్టి.

భీముడు వికటంగా నవ్వి అన్నాడు. "ఇతగాడు రథచోదకుని కొడుకన్న మాట."

"కర్ణా! నీ తండ్రి రథచోదకుడు. నీవు మహావీరుడివా! ఎట్లా అయినావు? నీవు క్షత్రియుడివి కావు. రాజయోగ్యత లేదు. ధనుర్బాణాలు నీ ఒంటికి పడవు. గుర్రాన్ని అదిలించడానికి ఒక 'చిరుకోల' చాలు నీకు. నీకెందుకు బాబూ కిరీటం?"

భీముని మాటలు కర్ణను చాలా బాధించాయి. కర్ణుడు మౌనంగా ఉండడంతో భీముడు మరింత రెచ్చిపోయాడు.

"ఏం మహాశయా! క్షణ క్రితంవరకు మహా వీరుడివి ఇంతలో ఖిన్నుడవైనావు. నిజం తెలిసిపోయిందనా? అర్హతలేని వారిని ఆదరించడం మా దుర్యోధన సోదరునికి అలవాటేలే. దీంతో ఇద్దరూ అయోగ్య మిత్రులైనారు."

అతనిని మహావీరుడని అభిమానించిన జనం నిరాశ చెందారు.

"ఇతను క్షత్రియుడు కాడన్నమాట. కేవలం రథ సారధా? ఎంత మోసం. ఎంత నైచ్యం. భీమన్న మంచిపనే చేశాడు." జనం సంతోషించారు.

ఉర్వి బాధపడ్డది. కళ్ల నీరు తిరిగాయి. కొరకొర కుంతివైపు చూచి అన్నది.

"పాపం! తనను అన్ని మాటలు అంటున్నా ఎంత నిబ్బరంగా ఉన్నాడో చూడండి. ఈ పెద్దలందరివి చిన్న మనసులే అనిపిస్తోంది. ఒక్కరికీ జాలి గుండె లేదు. మానవత్వంపై మమకారం లేదు. ఒకరిని బాధపెట్టడం ఒక తప్పు, బాధ పడుతుంటే వినోదించడం మరొక తప్పు, కనీసం సానుభూతి చూపకపోవడం మూడవ తప్పు."

అంతలో భీష్ముని గొంతు వినిపించింది.

"అవును. భీమా! అలాంటి వారు నీకు నచ్చరు. సాహసం ఒక్కటే వీరుని లక్షణం అనుకుంటావు నీవు. క్షత్రియుడైన ప్రతివాడు వీరుడు కాడు. రాజు కాలేదు.

నిరాడంబరంగా ఉండే వారిలో ప్రతిభ ఉండదా? మహానది అయినా ఆరంభంలో చిన్నదిగానే ఉంటుంది. అవకాశాలు వచ్చేవరకు వీరుడూ అంతేనయ్యా! క్షత్రియుడైన విశ్వామిత్రుడు మహర్షి కాలేదా! అవకాశం వచ్చింది అయినాడు. ద్రోణాచార్యుడు జన్మించింది కుండలోనే కదా! ఏం తక్కువైంది? ఆయనకు కృపాచార్యుడు గడ్డిలో పుట్టలేదా? పుట్టుకలో ఏముంది భీమా! ఎక్కడ పుట్టినా ప్రతిభ ముఖ్యం, ఏం సాధించాడన్నది ప్రధానం!"

భీముని మాటలకు కుంతికి కోపం వచ్చింది. ఆమె దుఃఖాన్ని అణచు కోవడం ఉర్వి గమనించింది. ఎవరికీ తెలియని రహస్యం ఆమెకు తెలుసన్న మాట. ఎవరికి పుట్టిన బిడ్డకో అవమానం జరిగితే తనకెందుకు దిగులు! కుంతి పాతివ్రత్యం ఎవరికి తెలియనిది! పాండురాజు నామకః మొగుడు. పాండవులకు నామమాత్రపు తండ్రి. వాళ్లు పాండవులమని ఎట్లా చెప్పగలుగుతున్నారు? అతనొక శాపగ్రస్తుడు. సంసారానికి పనికిరాడు. కుంతిమాత్రం ఏం చేస్తుంది! కోరిక తీర్చని మొగుడితో ఏం సుఖపడుతుంది. అతను మాత్రం ఏం చేయగలడు!

దుర్వాస మహర్షి ప్రసాదించిన 'వరం' ఉపయోగపడింది. కుంతిని అర్థించాడు ఎలాగైనా తనకు పుత్ర భిక్ష పెట్టమని. ఆమె దేవుళ్లను ఆహ్వానించి పిల్లల్ని కన్నది. యమ ధర్మరాజు వల్ల యుధిష్టిరుని, వాయుదేవుని వల్ల భీముని, ఇంద్రుని వల్ల అర్జునుని కన్నది. తర్వాత ఆ మంత్రం 'మాద్రికి' యిచ్చి వేసింది. ఆమె నకుల సహదేవుల్ని కన్నది. తనే అందరికీ తల్లి. పాండురాజు తండ్రి.

దుర్యోధనుడు ఊరడించాడు. "మిత్రమా! ఎవరో ఏదో అన్నారని దిగులు పడకు. నీకు అండగా నేనున్నాను. పిల్లి కడుపున పులి పుట్టదు. చూడు కర్ణా, నీ కవచకుండలాలే నీ ఉన్నత జన్మకు నిదర్శనాలు. నిక్కచ్చిగా నీవు క్షత్రియుడివే. నీ ఆత్మవిశ్వాసమే నీకు సర్వదా రక్ష. నీకు సదా నేను అండగా ఉంటాను."

కర్ణునికి తన శక్తిపై ఎప్పుడూ అపనమ్మకం లేదు. తన శక్తిని ముందే నిరూపించుకున్నాడు. ఇంక మాటలతో పనేమిటి?

"భీమన్న తనకు రాజు కావడానికి అర్హత లేదంటాడా! ప్రపంచం మొత్తాన్ని జయించగల సమర్థుడయ్యా తను. అది నా నమ్మకం. గుర్తుంచుకో సోదరా!" అని కర్ణుని చేయిపట్టుకుని రథం దగ్గరకు తీసుకుపోయి ఇద్దరు బయలుదేరారు.

"ఏం జరుగుతోందిక్కడ? నాకేదో భయంగా ఉంది. ఎడమ కన్ను అదురుతోంది" అని కలవరపడ్డది గాంధారి.

కళ్లు ఉండీ చూడలేని కబోది. ఆమె నూరుగురు పుత్రుల మాతృమూర్తి.

ఉర్వి సంతోషంగా సమాచారం చెప్పింది.

"మరేం లేదు రాణి మాతా! దుర్యోధన బావయ్యకు ఒక మంచి మిత్రుడు దొరికాడు. అదీ సంరంభం."

అది తను కర్ణుని తొలిసారి చూచిన సందర్భం. ఉర్వి గుర్తు చేసుకుంది. మత్తు వదిలింది. స్వప్న సుందరుని చూచిన ఆనందం. ఏమిటో అతను తన ఆలోచనల్లోకి వస్తే చాలు పరవశం. ఏదో తీయని బాధ.

తనకు స్వయంవరం జరగాలి. వచ్చిన వారిలో నచ్చిన వాడిని వరించే అవకాశం తనకు వస్తుంది. తను సిగ్గుపడుతూ వరమాలను అతని మెడలో వేసి తన అంగీకారం తెలుపుతుంది. తనకా అవకాశం కర్ణుడు కల్పిస్తాడా? క్షత్రియుడు కాదని, రాజపుత్రుడు కాదని అతనిని ఆహ్వానించకపోతే! తన కల ఏం కావాలి? జీవితమంతా కలలతో గడపాలా?

## ఉర్వి స్వయంవరం

పుకేయరాజ్యం చిన్నదైనా రాజు వహుష సమర్థుడని, మంచివాడని పేరు. అతను ధృతరాష్ట్రునికి, వాసుదేవ కృష్ణునికి బంధువు. అతని కూతురు ఉర్వి. ఆమె అందాల రాశి, కుందనపు బొమ్మ. యవ్వనవతి. ద్రౌపది స్వయంవరం చూచిన తర్వాత, తన కూతురుకు అలా స్వయంవరం ఏర్పాటు చేయాలని సంకల్పించాడు. రాజ వంశాలలో స్వయంవరాలు మామూలే. ద్రౌపది పాండవుల ఇల్లాలు కావటం ఉర్వి అసూయకు కారణమైంది. ఉర్వి ద్రౌపది పోలికలో ఉంటుంది. అందచందాలలో ద్రౌపదికి తీసిపోదు. ఎవరి అదృష్టం వారిది. ద్రౌపది అదృష్టవంతురాలు. పాండురాజు కోడలైంది. అయినా అయిదుగురు భర్తలకు భార్య కదా! ఏం సుఖపడుతుంది? కర్ణుని చూచిన తర్వాత ఉర్వి అసూయ గాలిలో కలిసిపోయింది. కర్ణుని పైన ఆశలు కొత్త ఉత్సాహాన్నిస్తున్నాయి. అదృష్టం చేయి జారకుండా చూడాలి. కర్ణుని కాదని ద్రౌపది పెద్ద తప్పు చేసింది - అనుకుంది.

ఉర్వి రాకుమారికి తండ్రి గుణాలు, తల్లి శుభ్ర అందం అబ్బాయి. ఆమె అందానికి అహంకారం తోడైంది. ఇంతవరకు ఏ యువకునికి గానీ రాకుమారునికి గానీ మనసివ్వలేదు.

"నా కూతురే నా సర్వస్వం!" అంటాడు వహుష. ఆమె అందం ముందు రాజ్యం, భోగభాగ్యాలు దిగదిడుపే.

అందరు తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రేమిస్తారు. అది సహజం. ప్రతిభావంతులైన పిల్లల్ని గర్వంగా ప్రేమించడం రెండవ రకం. ఉర్వి రెండవ తరగతి. ఆమె అందం, గుణం, తల్లిదండ్రులకు గర్వకారణాలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Karna+Mahabharatam**

* * *